www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 26 అక్టోబరు 2024 | పేజీలు 8

క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రజలకు

# అందుబాటులోకి తీసుకొస్తాం

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను పరిశీలించిన మంత్రి టి.జి భరత్


రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను పరిశీలిస్తున్న మంత్రి టీజీ, కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలులో రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ సేవలను త్వరలో నే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజీ మిగతా 7లో

అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన

# రాష్ట్రమంత్రి టి.జి.భరత్

- నాణ్యమైన, రుచిక రమైన ఆహారాన్ని రూ.5లకే అందిస్తున్నాం
- సూపర్‌సిక్స్ పథకాలను అంచెలంచెలుగా అమలు చేస్తాం..
- ప్రజలు మెచ్చిన మంచి ప్రభుత్వం ..టీడీపీ ప్రభుత్వం
- దీపావళికి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్నాం..
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

2లో


అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ,కలెక్టర్,కమిషనర్


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

- మంత్రి టీజీ.భరత్, మేయర్ బి.వై రామయ్య
- స్థానిక సమస్యల పై వాడివేడిగా చర్చలు
- భూ కబ్జాలు,త్రాగునీటి సమస్య పై సుదీర్ఘ చర్చ
- ఆరు తీర్మానాలు రూ.1.85 కోట్ల నిధులతో ఆమోదం


సభలో మాట్లాడుతున్న మేయర్ బి.వై.రామయ్య

# నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దుతాం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని నగర పాలక నూతన కౌన్సిల్ హాల్‌లో మేయర్ బి.వై.రామయ్య అధ్యక్షతన నగర పాలక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రితోపాటు ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, మిగతా 2లో



# గుమ్మడి పంట సాగుతో అధిక లాభాలు


గుమ్మడికాయలు కోసి ఉంచిన దృశ్యం

- అధిక దిగుబడులు వస్తాయంటూ రైతన్న ఆశ ..
- చెన్నై, కర్ణాటక మార్కెట్లకు తరలిస్తున్న రైతు..
- కార్తీక మాసంలో అధిక రేట్లు..
- మార్కెట్ కు తరలించేందుకు సిద్ధం చేసిన గుమ్మడికాయలు

2లో


గుమ్మడి కాయల పంట పొలం

# కోళ్ల ఫారాలతో ..కొత్త కష్టాలు

- ఆవాసాల మధ్యలో పౌల్ట్రీ ఫారాలు
- పెరిగిపోతున్న కాలుష్యం..దోమల బెడద
- మంచినీటి వనరుల మధ్య అశుద్ధం
- చేతులు తడుపుకునే పనిలో యంత్రాంగం
- కుక్కలతో మరింత ఆందోళన..విషపురుగులతో భయం
- వేల కొద్ది కోళ్లు బలి..రక్తంతో జనాలకు రోగాలు..?

8లో

# అందరి దృష్టి పాలకొమ్మ


నిర్మాణం జరుగుతున్న దృశ్యం

- అధికార ప్రతిపక్షాల లక్ష్యం శివశంకర్
- కోర్టు కేసుల్లో ఓడినా మున్సిపాలిటీ అత్యుత్సాహం
- అధికార పార్టీ ఏదైనా వేధింపులు షరా మామూలు..

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో పాల కొమ్మ పై అందరి దృష్టి పడింది. పాల కొమ్మ స్థలం ప్రభుత్వానిదంటూ జిల్లా కేంద్రంలో నినాదాన్ని బలంగా వినిపించే ప్రయత్నం సాగుతుంది. మూడు సార్లు వివిధ కోర్టుల్లో చివరకు హైకోర్టులో ఓడినా నంద్యాల మున్సిపాలిటి అత్యుత్సాహం ప్రదర్శిస్తుంది. మిగతా 7లో



# డ్రోన్‌ల వాడకంతో ఆధునిక వ్యవసాయం రైతులకు లబ్ధి


రైతులతో వ్యవసాయాధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంతకందాల గ్రామంలో మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అధ్యక్షతన పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం చేపట్టాలని ఇప్పటికే అనేక ప్రాంతాలలో డ్రోన్‌లను వినియోగించుకొని పురుగు మందులను చేస్తున్నారన్నారు. డ్రోన్‌ల వినియోగంతో కూలీల సమస్యలను అధిక మించడమే కాకుండా పురుగు మందులపై పెట్టే ఖర్చు 40శాతం ఆదా అవుతుందన్నారు. వీటితో పాటు సమయం కూడా కలిసి వస్తుందని వీటిపై వినియోగానికి రైతులు ఆసక్తి కనపరుస్తున్నారని ఆయన అన్నారు. డ్రోన్ అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడుకున్నదని సుమారు 20 లీటర్ల మందు చల్లే సామర్థ్యంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది అప్సర్ అలి, అర్ఫత్, రామకృష్ణ, వెంకట శివ, రామలక్ష్మి, స్వర్ణ, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

# రంగస్వామి సినిమాను ఆదరించండి : ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** నంద్యాలకు చెందిన డాక్టర్ మారుతి సకారం ప్రధాన పాత్ర పోషించిన రంగస్వామి సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. శుక్రవారం నంద్యాల అభిరామ్ థియేటర్‌లో రిలీజ్ అయిన రంగస్వామి సినిమాను ప్రేక్షకులతో పాటు ఎన్ఎండీ ఫిరోజ్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో పాటు బాధ్యతతో వారి భవిష్యత్తులో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా ఉండే విధంగా దర్శకుడు నరసింహాచారి రంగస్వామి సినిమాలో చక్కగా చిత్రీకరించారన్నారు. కుటుంబ సమేతంగా అందరూ చూడదగ్గ సినిమా అని పేర్కొన్నారు. ఇలాంటి సినిమాలు యువతకు ఎంతో అవసరమని, రాయలసీమ నుండి ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సినిమా యూనిట్ సిబ్బంది ఎన్ఎండీ ఫిరోజ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్, నిమ్మకాయల సుధాకర్, పాటల రచయిత వెంకటేష్, సినిమాలో నటించిన నటులు, హైలుక్ యాడ్స్ సీయండి శ్రీనివాస్ నాయుడు తదితరులు సినిమాను వీక్షించారు.


రంగస్వామి సినిమాను వీక్షించిన అనంతరం మాట్లాడుతున్న ఎన్ఎండీ ఫిరోజ్


మంత్రి బి.సికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుధాకర్

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని శుక్రవారంనాడు ఎపీఎస్‌సిబిసిఎల్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుధాకర్ , ఇతర ఉన్నతాధికారులు మంత్రి బి.సిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎపిఎస్‌పిడిసిఎల్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బనగానపల్లె పట్టణంలో మంత్రి బి.సి క్యాంపు కార్యాలయంలో వారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ వ్యవశాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులకు మంత్రి సూచించారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన రెవెన్యూ అధికారి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా నూతన రెవెన్యూ అధికారినిగా నియామకం పొందిన సివి.నారాయణమ్మ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## ఉత్తమ సేవకు ప్రతిభ పురస్కారం

**ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మురళికు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. శుక్రవారం జిల్లా ఎస్పీ బిందు మాధవు చేతులు మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారంతో పాటు ప్రశంస పత్రాన్ని తీసుకున్నారు. ఈ మేరకు పలువురు, పోలీసు అధికారులు అభినందించారు. ఇలాంటి సేవలతో మరింత మంచి పేరు సాధించి, ఇలాంటి పురస్కారాలు దక్కించుకుంటు ముందుకు సాగాలని సహచర మిత్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


ఎస్పీ చేతులు మీదుగా పురస్కారం అందుకుంటున్న మురళి

# క్రైమ్ స్పాట్

## ఇంటి నిర్మాణం విషయంలో గొడవ




**పాములపాడు మేజర్ న్యూస్:** పాములపాడు మండలం పరిధిలోని మద్దూరు గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన కృష్ణానగర్ లో ఈనెల 19న ఇంటి స్లాబ్ నిర్మాణంలో మొదలైన గొడవ ఒక కుటుంబం పై దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే తోట నారాయణ ప్రసాద్ నాగేశ్వరరావు ఆయన భార్య రమణమ్మలు ముకుమ్మడిగా దాడి చేశారన్నారు రమణమ్మ తన తల్లి మై మున్ని సాబి బీ పై ఇనుప చెవ్వలున్న కర్రతో బలంగా తలపై కొట్టడంతో తలకు తీవ్ర గాయమై ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు ప్రసాద్ అనే వ్యక్తి కొడవలి తీసుకొని వచ్చాడని చంపంద్రా ఎవడు వస్తాడో చూస్తానని దేవాలయం వద్ద వారి ఇల్లు ఉండటమే తప్పు అంటూ బూతులు తిట్టాడంటూ తెలిపారు ఇంటి స్లాబ్ ముందుకు వేస్తున్నారంటూ వారిపై హత్య ప్రయత్నం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు కేసు నమోదు చేసామని డీఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి విచారిస్తామని తెలిపారు.

## కృష్ణాపురం గ్రామంలో దారుణ హత్య

### – రోకలిబండతో భర్తన హత మార్చిన భార్య

### – మద్యం తాగి విసుగిస్తున్నాడనే హత్య


హత్యకు గురైన చిట్యాల ఆదినారాయణ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన చిట్యాల ఆదినారాయణ రెడ్డి(35) దారుణ హత్యకు గురయ్యాడు. సిద్దపల్లె గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డికి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. 17 సంవత్సరాల ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం గంజివారి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మిదేవి అనే మహిళను వివాహం చేసుకొని ఆదినారాయణ రెడ్డి అవ్వతాతల గ్రామమైన కృష్ణాపురంలో గత 7-8 సంవత్సరాల నుంచి నివాసముండగా వీరికి ఇద్దరు సంతానం కుమారుడు, కూతురు ఉన్నారు. అయితే భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని రోజు తాగుతూ తనను పట్టించుకోకపోవడమే కాకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండడంతో భార్యభర్తల మధ్య తరుచు గొడవలు జరిగేవి. కూలీ పనికి పోయి వచ్చిన భార్యను రోజు మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. పనికిపోకుండా, భార్య బిడ్డలను పట్టించుకోకుండా విసిగించడంతో రోజు గొడవలు పడేవారు. శుక్రవారం కూడా భార్యభర్తలు ఇద్దరు గొడవ పడే క్రమంలో విసుగు చెందిన భార్య లక్ష్మిదేవి ఇంటిలోనే భర్తను రోకలిబండతో తలపై కొట్టడంతో తీవ్రగాయాలైన భర్త మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పెద్ద అలిఖాన్ మృతికి నివాళులు అర్పించిన ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ముదిగేడు గ్రామానికి చెందిన పసుపల పెద్ద అలీఖాన్ ప్రమాదవశాత్తు పంట నూర్పిడి యంత్రంలో పడి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హుటాహుటిన కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుడి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.


డాక్టర్‌తో మాట్లాడుతున్న బి.సి ఇందిరమ్మ

# వందగల్లులో క్షుద్రపూజల కలకలం

- వైసిపి నాయకుడి ఇంటిపై టార్గెట్
- ఇల్లు ప్రారంభానికి ముందే ఇంట్లో క్షుద్ర పూజలు
- భయాందోళనలో కుటుంబ సభ్యులు


క్షుద్రపూజలు చేసిన స్థలం బాధితులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో క్షుద్రపూజల కలకలం రేపింది. వందగల్లు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నేలకోసిగి గోవిందరాజులు, ఈరమ్మ అనే దంపతులకు చెందిన నూతనంగా నిర్మించిన ఇంట్లో క్షుద్రపూజలు గుర్తు తెలియనివ్యక్తులు చేపట్టారు. బాధితుల వివరాల మేరకు వైకాపా పార్టీ నాయకుడిగా గ్రామంలో కొనసాగుతూ ఉండడం జరిగేదని నేలకోసిగి గోవిందరాజులు, ఈరమ్మ తెలిపారు. అయితే గత కొన్నిరోజుల నుండి కష్టపడి ఎంతో కొంత సంపాదించుకొని కొత్త ఇంటిని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ ఇంటి నిర్మాణం పూర్తయిన వెంటనే కార్తీకమాసంలో ఇల్లు ప్రారంభించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇల్లు నిర్మాణ పనులన్నీ పూర్తికావడంతో ఇంటి ప్రారంభానికి సర్వం సిద్దంచేసుకోవాలని గురువారం ఇంట్లోకి వెళ్ళి చూడగా ప్లాస్టిక్ కవర్‌లో చిత్తుకాగితాలపై కుజగ్రహం, చంద్రగ్రహం, గురుగ్రహం, రావుగ్రహం గరిక, శనిగ్రహపూజ, బుధగ్రహ ఉత్తరేణి, రావిగ్రహ జిల్లేడు, రావిగ్రహం జిల్లేడు వంటి పదాలు కాగితాలపై రాసి ఇంట్లో పడవేసినట్లు వారు తెలిపారు. ఎన్నో సంవత్సరాల కలను నెరవేర్చుకోవాలన్న ఇల్లును ఇలా క్షుద్రపూజలతో పూజలు చేయడంపై కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. అలాగే మండలంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. ముఖ్యంగా వైకాపా నాయకున్ని టార్గెట్ చేసుకొని ఇలా క్షుద్రపూజలు చేయడం ఏమిటని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి పనులుచేయడం తగని గ్రామస్తులు విమర్శిస్తూ ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటివారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు బాధితులు తెలిపారు.

సూర్య



# అధికార పార్టీ బెదిరింపులకు తలొగ్గకండి

## నేను మీకు అండగా ఉంటా.....

కూటమి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఏర్పడింది

మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి బుగ్గన

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** అధికార పార్టీ బెదిరింపులకు వైకాపా నాయకులు, కార్యకర్తలు తలొగ్గకండని, ప్రజలలో గడచిన వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత వచ్చిందని, ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భరోసానిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని రామరత్నగిరి గ్రామంలో వైకాపా కార్యకర్తలో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన వంద రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి అనేది లేదన్నారు. నెలనెల రాష్ట్రాన్ని వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి అప్పుల కూపంగా మారుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని, అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వైకాపా నేతలను టార్గెట్ చేస్తూ, కాలం వెల్లదీస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడకుండా వైకాపా నేతలపై దొంగ ఆరోపణలు చేస్తూ, వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. కాలం మారుతూ ఉంటుందని, అన్ని రోజులు ఒకేలా ఉండవని మనం అధికారంలోకి వస్తాం, ఎవ్వరి లెక్కలు వారికి తిరిగి చెల్లిస్తామన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్యపడకూడదని, నేను మీకు అండగా నిలుస్తానని ధైర్యానిచ్చారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు శ్రీరాములు, పోతుదొడ్డి కృష్ణమూర్తి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, శ్యాం రెడ్డి, గడ్డం భువనేశ్వర్‌రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్‌రెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రజనీరెడ్డి, బొర్రా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి రాము, చంద్రశేఖర్‌రెడ్డి, జలదుర్గం రసూల్, దస్తగిరి, అలేబాద్ బాలయ్య, ప్రకాశ్‌రెడ్డి, బోరెడ్డి రఘు, కౌలుపల్లి రెడ్డి, శివనాగిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీసర్వే భూసంబధిత సమస్యలు పరిష్కరించుకోండి

## – తహశీల్దార్ రత్నరాధిక



గ్రామ సభలో రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న రత్నరాధిక

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా కలక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో రీసర్వేకు సంబంధించిన భూసమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ రత్నరాధిక కోరారు. శుక్రవారం మండలంలోని పిన్నాపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే భూసంబధిత సమ్యలు అయిన జాయింట్ ఎల్‌పిఎంల సబ్‌డివిజన్ కోసం 8, విస్తీర్ణం మార్పునకు 3 మొత్తం 11 వినతులు రైతుల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. డిప్యూటి తహశీల్దార్(రీసర్వే) ఆంజనేయులు, మండల ల్యాండ్, సర్వేఆఫీసర్, రెవెన్యూ సిబ్బంది ఈ సభల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రైతులు, ప్రజలు భూసంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే ఆయా గ్రామాలకు చెందిన వారు వారి గ్రామంలో నిర్వహించే గ్రామ సభల్లో పరిష్కరించుకోవాలన్నారు. రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు కార్యాలయాల చుట్టు తిరుగకుండా అధికారులే వారి గ్రామాలకు వెళ్ళి పరిష్కరించే విధంగా ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. భూసమస్యలు ఉన్న ప్రతి రైతు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోని పరిష్కరించుకోవాలని కోరారు. ఈ గ్రామ సభలో పిన్నాపురం సర్పంచ్ గంగాదేవి, ఎంపిటిసి, గ్రామ రెవెన్యూ అధికారులు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభతో భూ సమస్యల పరిష్కారం వేగవంతం



తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ ప్రజలు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామ సభతో భూ సమస్యలు పరిష్కారం వేగవంతం అవుతాయని తహశీల్దార్ రవి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం చిలకలడోన గ్రామంలో తహశీల్దార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రీసర్వే ద్వారా గతంలో జరిగిన తప్పులను సరి చేస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రైతులు వివిధ భూ సమస్యలపై 50మంది తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆదాం, ఈడిటి గురురాజారావు, విఆర్‌ఓలు ఆనంద్, నరసప్ప, ప్రభాకర్, నాగేష్, గ్రామ సర్వేయర్లు ఈరప్ప, హరిత, బీరప్ప, ఉరుకుందాచారి, రైతులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత : ఎస్పీ



సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ

**నంద్యాలక్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లు, ఆయా విభాగాల్లో పని చేస్తున్న 13 మంది వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. పరస్పర బదిలీలు, అనారోగ్య సమస్యలు, బదిలీల గురించి జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వారికి భరోసా ఇచ్చారు. పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. సిబ్బంది సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

# జిల్లా ఎస్పీ ద్వారా ప్రశంసాలు అందుకున్న కానిస్టేబుల్



**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** ఆలూరు సర్కిల్ పరధిలోని స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కాన్సిటేబుల్ అక్బర్‌బాషా,కాన్సిటేబుల్ ఎర్రిస్వామిలు కర్నూల్ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ద్వార ప్రశంసాలు అందుకున్నారు.ఈ నెల 12వ తేదిన జరిగిన దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి విజయదశమి బన్నీ ఉత్సవాల్లో అద్బుతమైన ప్రదర్శన కనబరిచి రాజకీయ పార్టీల మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరించి పై ఆధికారులకు అందించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసినందుకు జిల్లా ఎస్పీ వారని అభినందించారు.వారికి ఎస్పీ ప్రశంస పత్రాన్ని అందించారు.జిల్లా ఎస్పీ ద్వార ప్రశంసాలు అందుకున్న వారిని సర్కిల్ పరధిలోని పోలీసు అధికారులు,పోలీసు సిబ్బంది అభినందించారు.

# రెండురోజులు మార్కెట్‌యార్డు బంద్



ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష నేతలు



మార్కెట్‌యార్డుకు అధికంగా వచ్చిన ఉల్లి దిగుబడి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సర్వర్ సమస్య వల్ల తూకాలు స్తంభించిపోయాయి. వ్యాపారులు ఉల్లిగడ్డలను కొనుగోలు చేయడంలో ఆలస్యమవుతోంది. ఒక్కసారిగా రైతులు ఉల్లిగడ్డలను ఎక్కువగా తీసుకరావడంతో కొనుగోళ్లు ఆగిపోయాయి. దీంతో మార్కెట్ కమిటీ సెలెక్షన్ గ్రేడ్ కార్యదర్శి జయలక్ష్మి శనివారం, ఆదివారం అన్ని కొనుగోళ్లను ఆపేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ మార్కెట్‌యార్డుకు ఉల్లిగడ్డలను తీసుకరావద్దని సూచించారు. ఉల్లి కొనుగోళ్లు ఆలస్యం అవుతుండటం వల్ల వామపక్ష పార్టీలు ధర్నాలు నిర్వహించాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సర్వర్ స్తంభించిపోయిందని ఆరోపించారు. మార్కెట్‌యార్డు కమిషనర్ సాంకేతిక సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతులు మార్కెట్‌యార్డుకు తెచ్చిన ఉల్లి దిగుబడులను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువ వర్షాలు కురవడం వల్ల ఉల్లి పంట దిగుబడులు అధికంగా వచ్చాయి. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి సర్వర్ సమస్యను పరిష్కరించి ఉల్లి దిగుడులు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## – రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్




మాట్లాడుతున్న రాజ్య సభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన 68వ రాష్ట్రస్థాయి అండర్-19 అథ్లెటిక్స్ పోటీలను టీజీ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతోపాటు శారీరక ధాఢుర్యం పెరుగుతుందన్నారు. క్రీడల వల్ల స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకున్నప్పుడే ఉన్నతంగా రాణిస్తారన్నారు. అనంతరం క్రీడాకారులను గౌరవ వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టర్ భానుమూర్తి, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, టౌన్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, కేవీఆర్ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ లాలప్ప, అథ్లెటిక్స్ స్టేట్ అబ్జర్వర్ లాలప్ప, డీఎస్‌డీవో భూపతిరావు పాల్గొన్నారు.

# 21వ అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పశుసంవర్ధఖ శాఖ ఆధ్వర్యంలో 21వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ ఆవిష్కరించారు.డిహెచ్‌ఓ డాక్టర్ గోవిందనాయక్, ఎహెచ్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏడి డాక్టర్ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు. ఈనెల 25 నుంచి 28వరకు జరిగే పశుగణన జరుగుతుందని తెలి పారు. ఫరూక్ మాట్లాడుతూ మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు మీ పశువుల సమగ్ర సమా చారం అందించాలని కోరారు. తద్వారా పశుగణన రంగ పథకాల రూపకల్పన సహకరించిన వారవుతారన్నారు.



పశుగణన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్, ధికారులు

# ఇదేనా మీ రాజకీయ సాంస్కృతి

- మాజీ మంత్రి తాను చేసిన అభివృద్ధి పనులను చూసుకోవడం నేరమా....!
- వైకాపా యువనేత, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ



రాజా మురళీకృష్ణ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ఇదేనా మీ రాజకీయ సాంస్కృతి, ఒక మాజీ మంత్రి తాను చేసిన అభివృద్ధి పనులను చూసుకోవడం కూడా మీ దృష్టిలో నేరమా....రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా వ్యక్తిగతంగా కార్యాలయాలకు తాళాలు వేయడమేనా మీ రాజకీయ సాంస్కృతి అని ప్యాపిలి పట్టణ యువనేత, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు రాజా మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మొత్తం డోన్ నియోజకవర్గం వైపు చూసిందని, నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని కేవలం మూడున్నర సంవత్సర కాలంలోనే చేసి చూపించారని, అలాంటి ఆయన తాను చేపట్టిన అభివృద్ధిని చూసుకోవడం, ప్రజలతో మమేకం అయ్యి వారి సమస్యలను తెలుసుకోవడం అధికార పార్టీ నాయకులకు నేరంగా కనిపిస్తుందా అని ఆరోపించారు. ప్రజలతో కలిసి కాస్తా వాకింగ్ చేయడం, ఆ సమయంలో ప్రజల సమస్యలను స్థానిక వైకాపా నాయకులతో కలిసి ముచ్చటించడం వంటివి కూడా చేయకుండా డోన్ మున్సిపల్ కార్యాలయం గేట్లకు తాళాలు వేయడం దారుణమన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ నియోజకవర్గంలో ఎవ్వరి హయాంలో అభివృద్ధి జరిగిందో తెలుసని, కాని రాజకీయంగా ఎదుర్కోలేక, వ్యక్తిగతంగా ఇలాంటి పనులు చేయడం అధికార పార్టీ నాయకుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారన్నారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని, త్వరలోనే మేము కూడా అధికారంలోకి వస్తామని, కూటమి ఏ విధంగా అధికారంలోకి వచ్చిందో ప్రజలకు తెలుసునని, అధికారంలోకి వచ్చిన వందరోజుల కాలంలోనే కూటమిపై, ఆ పార్టీ నాయకులపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధి పనులను కూడా నిలుపుదల చేయడం, ప్రజలను సమస్యలకు గురిచేయడం పాలన చేతకాకనే ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు.

తంగడంచ విత్తనోత్పత్తి క్షేత్రం భూములను

# అన్ని విధాలా అభివృద్ధి

- ఫారం భూములను జైన్ పరిశ్రమకు పూర్వ వైభవం తెస్తాం
- రోప్‌వే తరహా పద్ధతి రాయలసీమ జిల్లాలో తీసుకురావాలి
- అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** తంగడంచ విత్తనోత్పత్తి క్షేత్ర భూములను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని తంగడంచ విత్తనోత్పత్తి క్షేత్రం, జైన్ పరిశ్రమలను కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యేలు సందర్శించారు. తంగడంచ విత్తనోత్పత్తి క్షేత్ర కార్యాలయంలో వారు మాట్లాడుతూ తంగడంచ విత్తనోత్పత్తి క్షేత్రానికి 1650 ఎకరాల భూమి ఉందని ఈ భూముల్లో కేవలం ఎంత సాగు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రస్తుతం క్షేత్రంలో ఏయే పంట పండిస్తున్నారు, గ్రామ విత్తన ప్రోగ్రామ్ ద్వారా రైతులకు ఏం అందిస్తున్నారన్న విషయాలు అధికారులను అడుగగా ప్రస్తుతం 215 ఎకరాల్లో కమిషనర్ ఆదేశాల మేరకు కంది పంటను మాత్రమే సాగు చేస్తున్నామని ఏడీఏ అరుణ లత తెలిపారు. సీడ్ పార్కుకు ఇచ్చిన భూములు బీడుగా మారాయని క్షేత్రంలో ఉన్న భూములు కంపచెట్లతో నిండి పోయాయని ఈ విషయాన్ని వ్యవసాయ కమిషనర్ కార్యాలయానికి నివేధికలు అందజేశామని ఏడీఏ చెప్పడంతో మా దృష్టికి ఎపుడైనా తీసుకువచ్చారా కలెక్టర్ కార్యాలయంకు నివేధిక పంపించారంటూ కలెక్టర్, ఎమ్మెల్యే ఏడీఏను ప్రశ్నించడంతో ఆమె లేదనడంతో ఆ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 620 ఎకరాల సారవంతమైన భూమిని వ్యవసాయ క్షేత్రానికి కేటాయిస్తే ఏం చేస్తున్నారు, ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఎవరిని మీరు అడిగారని కలెక్టర్, ఎమ్మెల్యేలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రంలో ఇంతమంది వ్యవసాయాధికారులు పని చేస్తున్నారా ఇష్టం వచ్చినట్లు పోతున్నారంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఆర్ఏఆర్ఎస్ అధికారితో మాట్లాడుతూ జిల్లాలో కేవలం 2 లక్షల ఎకరాలలో మోనోక్రాపింగ్ వేస్తున్నారని రైతులకు


తంగడంచ ఫారమ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మీరెందుకు అవగాహన కల్పించడం లేదని వారిని ప్రశ్నించారు. అలా వేయడంతో 9 నెలలపాటు 2 లక్షల ఎకరాల భూమి ఖాళీగా ఉండాల్సి వస్తుందని రైతులకు అవగాహన కల్పించి వారు వేరే పంట వేసుకునేలా వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆర్ఏఆర్ఎస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం స్థానిక జైన్ పరిశ్రమను ఎమ్మెల్యే జయసూర్యతో కలిసి జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జైన్ పరిశ్రమకు ప్రారంభానికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జైన్ పరిశ్రమ అధికారులు తంగడంచ నుంచి నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి పవర్‌ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ తెలుసుకున్నామని ఆమె అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి జైన్ పరిశ్రమకు సహకరించేందుకు కృషి చేస్తామని తమిళనాడు, కేరళ రాష్ట్రం తరహాలో అరటిపంట కోత దశలో రైతులకు ఖర్చు త గ్గించేందుకు రూప్‌వే తరహా పద్ధతిని రాయలసీమ జిల్లాలో కూడా తీసుకురావాలని జైన్ అధికారులకు ఆమె సూచించారు. వీలైనంత త్వరగా అరటి, బొప్పాయి తదితర పండ్ల మొక్కలను తంగడంచ నుండి సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జైన్ అధికారులను ఆదేశించారు. అలాగే తంగడంచ ఫారమ్‌లో ఉన్న 1600 ఎకరాల్లో విత్తనోత్పత్తి ఏ విధంగా తీసుకురావాలన్న పలు అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో చర్చించి ముందుకెళ్తామని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ తంగడంచ ఫారమ్ భూములకు, జైన్ పరిశ్రమకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూర్వ వైభవం తీసుకు వస్తామని ఆయన అన్నారు. 2018లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జైన్ పరిశ్రమ, మెగా సీడ్ హబ్‌లకు గుజరాత్ అంబుజా కంపెనీ తీసుకువచ్చారని గత ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పించక


తంగడంచ ఫారమ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పోవడంతో ఈ పరిశ్రమలు అభివృద్ధిలోకి రాలేకపోయాయని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో మూత పడ్డాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే నిలిచిపోయిన పరిశ్రమలన్నింటికి మళ్లీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయని ఆయన అన్నారు. జైన్ పరిశ్రమలో 100శాతం స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అన్నివిధాలా అండగా ఉండి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందరికీ కల్పించనున్నట్లు ఆయన అన్నారు. ఈ నివేధికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ దాసు, ఏపీఐఐసీ జడ్ఎం శ్రీనివాసరెడ్డి, ఉద్యానవన శాఖాధికారి నాగరాజు, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీఓ గోపీ క్రిష్ణ, పీఆర్ఏఈ బషీర్ అహమ్మద్, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ నాగేంద్ర, జైన్ పరిశ్రమ అధికారులు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌బాబు, తంగడంచ ఇంచార్జి మహేంద్రబాబు, సీనియర్ ఆగ్రానమిస్టు హనుమంతు రెడ్డి, లైజనింగ్ ఆఫీసర్ మౌలాలి, టీడీపీ నాయకులు మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వెలుగు సిసిలు, విఓఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జిలు ఐ సి ఆర్ పి లకు డిఎల్ ఎంపిలక్ష్మయ్య ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.మండల కేంద్రంలోని పొదుపు సమాఖ్య భవనంలో ఏపీఎం వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ ఎం పి,లక్ష్మయ్య పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇస్తూ వెలుగు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండలంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణ ఎలా చేయాలనే విషయం గురించి వారికి దిశా నిర్దేశం చేశారు,మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయభారతి అందించిన సహకారానికి ధన్యవాదములు తెలిపారు.అనంతరం మండల సమాఖ్య ఏపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు



సంబంధించిన జీవనోపాదులకు వడ్డీ లేని రుణాలను తక్కువ వడ్డీ రేటుతో రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. మండల టీం లీడర్ వంశీకృష్ణ వివిధ ప్రకృతి వ్యవసాయ మోడల్స్ యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎన్ ఎఫ్ ఏ అరుణ, ఎన్ ఎఫ్ ఎఫ్ యశస్విని, సీసీలు రఫిక్, నాయక్ ఎం టి ఎస్ కాసిం రమణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం



**కల్లూరు మేజర్ న్యూస్ :** భూ సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట నారాయణమ్మ, తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సల్కాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సుల పై గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,తాసిల్దార్ గ్రామ సర్పంచ్ బోయ మద్దిలేటి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వారి భూమి సర్వే సమస్యలపై మొత్తము87 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. భూ విస్తీర్ణం సమస్యలపై 76మంది, జాయిన్ ఎల్పీఎం సమస్యలపై 5మంది, ముటేషన్ సమస్యలపై ఒక్కరు, క్లాసిఫికేషన్ మార్పుకు ఒకరు ప్రకాస్తు చేసుకున్నారని తహసిల్దార్ తెలిపారు.వాటిని పరిశీలించి రెవెన్యూ పరంగా పరిష్కారం చూపెడతామని అన్నారు. కార్యక్రమంలో కల్లూరు మండల సర్వేర్ శ్రీనివాసులు,సల్కాపురం టిడిపి ఇన్చార్జ్ దేవేందర్ రెడ్డి, కె.రాజశేఖర్, అల్లం భాష, నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, సచివాల సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంతో ...

## ఆర్థిక బలోపేతం : నరేంద్రగౌడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్దతితో ప్రధాన పంటలే కాకుండా పండ్లతోటల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గడించి ఆర్థికంగా ఎదగవచ్చని సెర్ప్‌టీస్ టెక్నికల్ మేనేజర్ రాహుల్, రైతు సాధికార సంస్థ ఎస్సార్‌పి నరేంద్రగౌడులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామంలో సెర్ప్‌టీస్, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉద్యానవన రైతులకు పండ్లతోటల పెంపకంపై శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్, నరేంద్రగౌడులు మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంలో పాటించాల్సిన నియమ నిబంధనలు సలహాలు, సూచనలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. పండ్ల మొక్కల ఎదుగుదలలో సంభవించే వివిధ రకాల వ్యాధులు, వాటి నివారణపై అవగాహన కల్పించామన్నారు. పండ్ల మొక్కలు నాటినప్పటి నుంచి నిర్లక్ష్యం వీడి ఎప్పటికప్పుడు మొక్కలను పర్యావేక్షిస్తు వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపామన్నారు. తక్కువ స్థలం ఉన్నా బహుళ అంతస్తుల పండ్లతోటల పెంపకం ద్వారా కూడా రైతులు లాభాలు పొందవచ్చని వివరిచడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా పండ్లతోటల పెంపకమే కాకుండా ప్రధాన పంటలలో అంతరపటలుగా కూడా ప్రకృతి వ్యవసాయ పద్దతిలో తోటలను పెంచుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన పండ్లలకు మార్కెట్‌లో మంచి గిరాకి ఉంటుందని అన్నారు. ఐటిడిఏ ద్వారా చెంచులకు అందించే నన్నారి మొక్కలు వాటి పెంపకం అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్జియస్ ఎపిఓ నాగార్జున, ఐటిడిఏ వెలుగు సిసి యూసూఫ్, రైన్‌ఫారెస్టు అలియాన్స్ సిసి శివనాయక్, సెర్ప్‌టీస్ ప్రోగ్రామ్ మేనేజర్ నారాయణ, ఫీల్డ్‌స్టాఫ్ సుధాకర్, ఎన్ఎఫ్ఓ నాగరాజు, అగ్రికల్చర్‌అసిస్టెంట్ అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ్, రామ్‌పోతినేల డబుల్‌ఇస్మార్ట్

- జీ తెలుగులో ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు



లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్యథాపర్ జంటగా నటించిన మాస్ ఎంటర్‌టైనర్ డబుల్ ఇస్మార్ట్ సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో ఈ ఆదివారం(అక్టోబర్27న) సాయంత్రం 6గంటలకు ప్రదర్శ కానుంది. రామ్‌పోతినేని, కావ్యథాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్‌దత్, గెటప్‌శ్రీను, అలీ, షాయాజీషిండే, ఝూన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ మాస్ ఎంటర్‌టైనర్‌ను జీ తెలుగు వేదికగా ఈ ఆదివారం మీరు తప్పక చూడండి.

## యూరియా ఎంఆర్‌పి రేటుకు మాత్రమే రైతులకు విక్రయించాలి


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న శివ శంకర్

**హొలహర్వి, మేజర్ న్యూస్ :** మండలంలో అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు చేపడుతామని హొలహర్వి మండల వ్యవసాయ అధికారి శివశంకర్ తెలిపారు.శుక్రవారం మండలంలోని గూళ్యం గ్రామంలో వాసవి ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ తనిఖీ చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా చాలా వరకు యూరియాను అధిక రేటుకు రైతులకు విక్రయిస్తున్నారని రైతులు కంప్లైంట్ చేయడం జరిగిందని రైతుల దగ్గర సంతకాలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపించగా తనిఖీ చేపట్టినట్లు వారు తెలిపారు. షాపు లో దాదాపుగా 3.825 మెట్రిక్ టన్నుల యూరియాను అమ్మకాలు నిలిపివేయడం జరిగిందని దీని విలువ రూ..22652/-కావున మండలంలోని ప్రతి ఎరువుల దుఖాన డీలర్లు యూరియా ఎంఆర్పి రేటుకు మాత్రమే అమ్మాలని ఎవరైనా డీలర్లు ఎమ్మార్పీ రేటుకి మించి అమ్మిన వారి వివరాలు వ్యవసాయ అధికారికి తెలియజేయాలని కోరారు. అటువంటి వారి లైసెన్స్ కూడా క్యాన్సిల్ చేస్తామని ప్రిన్సిపల్ సర్టిఫికెట్ ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే రసాయనిక మందులు అమ్మాలని మరియు బయో స్టిములెంట్స్ G1,G2,G3 ఉంటే మాత్రం మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను ఆదేశించారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 26 27 తేదీల్లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి అని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో 26 27 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రామచంద్రయ్య సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య కర్నూల్ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి తదితరులు హాజరవుతారని వీరితోపాటు పార్టీ కామ్రేడ్స్ వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు.

సూర్య



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP MARCH

(గత వారం తరువాయి...)

**43. ఇటీవల, బిచోమ్ ఏ రాష్ట్రంలోని 27వ జిల్లాగా ప్రకటించబడింది?**

A. అస్సాం B. మణిపూర్

C. అరుణాచల్ ప్రదేశ్ D. మిజోరం

**44. ఇటీవల అగ్రికల్చర్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఎక్కడ ప్రారంభించబడింది?**

A. న్యూఢిల్లీ B. చెన్నై

C. చండీగఢ్ D. భోపాల్

**45. ప్రతి సంవత్సరం రైజింగ్ డేగా ఏ రోజును జరుపుకుంటారు?**

A. మార్చి 9 B. మార్చి 10

C. మార్చి 11 D. మార్చి 12

**46. జల్ శక్తి అభియాన్: క్యాచ్ ద రెయిన్ 2024 ప్రచార థీమ్ ఏమిటి?**

A. నీటి విలువ

B. జల్ శక్తి సే వికాస్

C. నారీ శక్తి సే జల్ శక్తి

D. డ్రింకింగ్ వాటర్ కోసం సోర్స్ సస్టైనబిలిటీ

**47. మహతారీ వందన యోజన, ఇటీవల వార్తల్లో కనిపించింది, దీనిని ఏ రాష్ట్రం ప్రారంభించింది?**

A. ఛత్తీస్ గఢ్ B. జార్ఖండ్

C. ఒడిషా D. కర్ణాటక

**48. గల్ఫ్ ఆఫ్ టోంకిన్ ఇన్సిడెంట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో దేనికి సంబంధించినది?**

A. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

B. వియత్నాం యుద్ధం

C. రెండవ ప్రపంచ యుద్ధం

D. ఇరాన్-ఇరాక్ యుద్ధం

**49. ఇటీవల వార్తల్లో ఉన్న ఇనెక్షన్ 2.5 అంటే ఏమిటి?**

A. బ్లాక్ హోల్ B. గ్రహశకలం

C. పెద్ద భాషా నమూనా D. ఎక్సోప్లానెట్

**50. Yaounde డిక్లరేషన్, ఇటీవల వార్తలలో ప్రస్తావించబడింది, కింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉంది?**

A. పేదరికం

B. వాతావరణ మార్పు

C. మలేరియా నిర్మూలన

D. అణు నిరాయుధీకరణ

**51. ఇటీవల, ఏ రాష్ట్రం/UT ఆల్-ఉమెన్ మారిటైమ్ సర్వైలెన్స్ మిషన్ను నిర్వహించింది?**

A. అండమాన్ , నికోబార్ B. తమిళనాడు

C. లక్షద్వీప్ D. కర్ణాటక

**52. ఇటీవల, ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కీర్తి) కార్యక్రమం ఎక్కడ ప్రారంభించబడింది?**

A. భోపాల్ B. న్యూఢిల్లీ

C. చండీగఢ్ D. లక్నో

**53. మిషన్ దివ్యాస్త్ర, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో దేనికి సంబంధించిన క్షిపణి వ్యవస్థ?**

A. త్రిశూల్ B. AGNI-5

C. పృథ్వీ D. ఆకాష్

**54. రీవాంప్డ్ ఫార్మాస్యూటికల్స్ టెక్నాలజీ అప్గ్రేడేషన్ అసిస్టెన్స్ (RPTUAS) స్కీమ్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?**

A. రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ

B. వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ

C. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

D. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

**55. ఇటీవల వార్తల్లో కనిపించే బీకార్మోయిసిన్, టార్ట్రాజిన్ మరియు రోడమైన్ అంటే ఏమిటి?**

A. అంటు వ్యాధులు

B. పారిశ్రామిక కాలుష్య కారకాలు

C. ఫుడ్ కలరింగ్ ఏజెంట్లు

D. ఔషధ మొక్కలు

**56. బ్లూ లైన్ పదం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఈ క్రింది రెండు దేశాల మధ్య సరిహద్దుగా పనిచేస్తుంది?**

A. ఉత్తర కొరియా మరియు దక్షిణ కొరియా

B. లెబనాన్ మరియు ఇజ్రాయెల్

C. భారతదేశం మరియు చైనా

D. సుడాన్ మరియు లిబియా

**57. ఇటీవల, భారతదేశపు మొట్టమొదటి FutureLABS కేంద్రం ఎక్కడ ప్రారంభించబడింది?**

A. C-DAC HYDERABAD

B. C-DAC TIRUVANANTAPURAM

C. C-DAC KOLKATA

D. C-DAC BANGLOORE

**58. ఇటీవల, పరిశోధకులు ఏ దేశంలో 8 కళ్ళు మరియు 8 కాళ్ళతో కొత్త తేలు జాతిని కనుగొన్నారు?**

A. థాయిలాండ్ B. ఇండోనేషియా

C. వియత్నాం D. మాల్దీవులు

**59. ఇటీవల, ఏ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ముర్ముకి గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాతో సత్కరించింది?**

A. చికాగో విశ్వవిద్యాలయం

B. మారిషస్ విశ్వవిద్యాలయం

C. మెల్బోర్న్ విశ్వవిద్యాలయం

D. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం

**60. ఇటీవల విడుదల చేసిన CEEW నివేదిక ప్రకారం, నీటి నిర్వహణలో కింది వాటిలో ఏ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంది?**




A. మహారాష్ట్ర, తమిళనాడు మరియు కేరళ

B. మధ్యప్రదేశ్, బీహార్ మరియు జార?ండ్

C. హర్యానా, కర్ణాటక మరియు పంజాబ్

D. ఉత్తర ప్రదేశ్, గుజరాత్ మరియు రాజస్థాన్

**61. ఇంటర్నేషనల్ డే ఆఫ్ యాక్షన్ ఫర్ రివర్స్ 2024 థీమ్ ఏమిటి?**

A. జీవవైవిధ్యం కొరకు నదుల ప్రాముఖ్యత

B. నదులపై హక్కులు

C. అందరికీ నీరు

D. మార్పును వేగవంతం చేస్తోంది

**62. ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024, ఇటీవల వార్తల్లో కనిపించింది, దీనిని ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?**

A. పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ

B. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ

C. విద్యుత్ మంత్రిత్వ శాఖ

D. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్

**63. ఇటీవల, ఇండియా-ఇటలీ మిలిటరీ కోఆపరేషన్ గ్రూప్ 12వ ఎడిషన్ సమావేశం ఎక్కడ జరిగింది?**

A. న్యూఢిల్లీ B. చెన్నై

C. చండీగఢ్ D. బెంగళూరు

**64. ఇటీవల, ఏ మూడు దేశాల నావికా బలగాలు గల్ఫ్ ఆఫ్ ఒమన్ దగ్గర సంయుక్త విన్యాసాన్ని ప్రారంభించాయి?**

A. చైనా, ఇరాన్ మరియు రష్యా

B. భారతదేశం, USA మరియు చైనా

C. బంగ్లాదేశ్, మయన్మార్ మరియు భూటాన్

D. ఆస్ట్రేలియా, మాల్దీవులు మరియు రష్యా

**65. ప్రసార భారతి - ప్రసార మరియు వ్యాప్తి కోసం షేర్డ్ ఆడియో విజువల్స్ (PB-SHABD) ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రారంభించబడింది?**

A. ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ

B. వాణిజ్యం & పరిశ్రమల మంత్రిత్వ శాఖ

C. సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ

D. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ

**66. ఇటీవల, భారత ప్రధాని మిషన్ పామ్ ఆయిల్ కింద మొదటి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**

A. అరుణాచల్ ప్రదేశ్ B. అస్సాం

C. కర్ణాటక D. మహారాష్ట్ర

**67. ఇటీవల, భారతదేశపు మొట్టమొదటి ఇండోర్ అథ్లెటిక్స్ మరియు ఆక్వాటిక్ సెంటర్ ఎక్కడ ప్రారంభించబడింది?**

A. భువనేశ్వర్ B. చెన్నై

C. న్యూఢిల్లీ D. జైపూర్

**68. ఇటీవల, భారతదేశపు నుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ (NRL) తన మొదటి అంతర్జాతీయ కార్యాలయాన్ని ఏ దేశంలో ప్రారంభించింది?**

A. బంగ్లాదేశ్ B. మయన్మార్

C. భూటాన్ D. నేపాల్

**69. ఇటీవల, కింది వారిలో ఎవరు కొత్త ఎన్నికల కమిషనర్గా ఎంపికయ్యారు?**

A. జ్ఞానేష్ కుమార్ మరియు సుఖ్బీర్ సింగ్ సంధు

B. అరుణ్ గోయెల్ మరియు అనుప్ చంద్ర పాండే

C. సుకుమార్ సేన్ మరియు RK త్రివేది

D. సుందరం మరియు SL శక్టర్

**70. UNDP తాజా నివేదిక ప్రకారం, గ్లోబల్ హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్లో భారతదేశం ర్యాంక్ ఎంత?**

A. 133 B. 134

C. 145 D. 140

**71. నోక్టిస్ అగ్నిపర్వతం, ఇటీవల కనుగొనబడిన భారీ అగ్నిపర్వతం, ఏ గ్రహంపై కనుగొనబడింది?**

A. మార్స్ B. బృహస్పతి

C. నెప్ట్యూన్ D. శని

**72. ట్రాఫిక్ మరియు WF-ఇండియా నివేదిక ప్రకారం, షార్క్ శరీర భాగాల అక్రమ వ్యాపారంలో ఏ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది?**

A. ఒడిషా B. తమిళనాడు

C. ఆంధ్రప్రదేశ్ D. మహారాష్ట్ర

**73. ఇటీవల, భారత నావికాదళం తన మొదటి స్వతంత్ర ప్రధాన కార్యాలయాన్ని 'నౌసేనా భవన్ పేరుతో ఏ ప్రదేశంలో ఏర్పాటు చేసింది?**

A. ఢిల్లీ B. ముంబై

C. చెన్నై D. జైపూర్

**74. అటపాక పక్షుల అభయారణ్యం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రంలో ఉంది?**

A. కేరళ B. ఆంధ్రప్రదేశ్

C. మహారాష్ట్ర D. కర్ణాటక

**75. జాతీయ టీకా దినోత్సవం 2024 థీమ్ ఏమిటి?**

A. టీకా అవాంఛిత రోగాలను నివారిస్తుంది

B. కలిసి రక్షించబడింది: టీకాలు పని చేస్తాయి

C. టీకాలు అందరికీ పని చేస్తాయి

D. రోగనిరోధకత అంతరాన్ని మూసివేయండి

**76. ఇటీవల వార్తల్లో కనిపించే ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ కింది వాటిలో దేనికి సంబంధించినది?**

A. పశువుల వైరల్ వ్యాధి

B. పశువుల బాక్టీరియా వ్యాధి

C. పక్షుల ఫంగస్ వ్యాధి

D. మొక్కల వ్యాధి

**77. ఎక్సర్సైజ్ LAMITIYE ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రెండు దేశాల మధ్య జరుగుతుంది?**

A. భారతదేశం , జపాన్

B. భారతదేశం , ఆస్ట్రేలియా

C. భారతదేశం , ఈజిప్ట్

D. భారతదేశం , సీషెల్స్

**78. ఇటీవల, ఏ రాష్ట్ర ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖతో ఎంఓయూపై సంతకం చేయడం ద్వారా PM SHRI పాఠశాలల పథకాన్ని అమలు చేయడానికి అంగీకరించింది?**

A. మహారాష్ట్ర B. తమిళనాడు

C. ఉత్తర ప్రదేశ్ D. గుజరాత్

**79. .బుగున్ లియోసిచ్లా, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో దేనికి చెందినది?**

A. ఒక సాలీడు B. చేప

C. పక్షి D. సీతాకోకచిలుక

**80. ఇటీవల రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన తమిళసై సౌందరరాజన్ ఏ రాష్ట్రానికి గవర్నర్గా ఉన్నారు?**

A. కర్ణాటక B. కేరళ

C. తెలంగాణ D. ఒడిషా

**81. ఇటీవల, ఏ జాతీయ ఉద్యానవనంలోని పులుల జనాభాను సంరక్షించడానికి జన్యు రక్షణ ప్రతిపాదించబడింది?**

A. రణతంబోర్ నేషనల్ పార్క్

B. వాన్దా నేషనల్ పార్క్

C. ముకుందర నేషనల్ పార్క్

D. చందోలి నేషనల్ పార్క్

**82. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2023, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ సంస్థ ప్రచురించింది?**

A. ప్రపంచ ఆరోగ్య సంస్థ

B. SWIS ORG IQ AIR

C. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్

D. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 43)C | 44)A | 45)B | 46)C | 47)A |
| 48)B | 49)C | 50)C | 51)A | 52)C |
| 53)B | 54)A | 55)C | 56)B | 57)B |
| 58)A | 59)B | 60)C | 61)C | 62)B |
| 63)A | 64)A | 65)C | 66)A | 67)A |
| 68)A | 69)A | 70)B | 71)A | 72)B |
| 73)A | 74)B | 75)C | 76)A | 77)D |
| 78)B | 79)C | 80)C | | |
| 81)A | 82)B | | | |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

సూర్య



# గోనెగండ్ల డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి

**అప్రమత్తంగా ఉండాలి ..డీఎం అండ్ హెచ్ఓ**



గోనెగండ్లలో నిల్వనీటిని పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ భాస్కర్

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గోనెగండ్లలో డెంగ్యూ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. వ్యాధి పట్ల ప్రజలు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్వి భాస్కర్, ఆదోని డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఓపీలు వస్తున్నాయని వైద్యులను అడిగారు. రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించారు. డ్రైడే ని పాటించాలన్నారు. మురికి వాడలలో పర్యటించి అక్కడి వారికి ఆరోగ్యసూత్రలను వివరించారు. నిలువ ఉన్న నీటిని పరిశీలించారు. వీదుల్లో ఉన్న మురుగునీటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. వైద్యశిబిరంలను ఏర్పాటు చేశారు. రోగులకు జ్వరం, దగ్గు, జలుబు, ఇతర వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ దోమలు పెరగడం ద్వార మలేరియ, డెంగ్యూ, చికున్గూన్యా వ్యాదులు ప్రభలుతాయాని ఆయన అన్నారు. గత 20 రోజులలో మండలంలోని హెచ్కీరవాడి, చిన్న మరివీడు, వేముగోడు, కులుమాల గ్రామాలలో ఆరు డెం గ్యూ కేసులు నమోదు అయ్యాయి. నీరు నిలువ ఉన్న చోట ఆయిల్బాయిల్, ఎంఎల్ ఆయిల్ సెయింగ్ చేయించారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేయాలన్నారు. ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించాలని వైద్యసిబ్బందికి సూచించారు. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమల నివారణ మందును పిచికారి చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ అసుపత్రికి రావాలిని వెద్యసిబ్బంది గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యకమంలో వెద్యులు సుధాకర్, కార్తీక్ ఎంపీహెచ్న పరమేశ్వరప ఏఎన్ఎం. ఆశావర్కరు పాల్గొన్నారు.

# క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఆవరణలోని రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పలు విభాగాలు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ 2019 జనవరిలో సీఎం చంద్రబాబు నాయుడు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు.ఇప్పుడు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్లో అత్యున్నతమైన వైద్య సేవలు ప్రజలకు అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. రోగులు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తం అవసరం. డీఎస్పీ రామాంజినాయక్

**బైండోవర్ కేసులు నమోదు చేస్తాం**

**మిడుతూర్ స్టేషన్ లో రికార్డుల పరిశీలన**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి తనిఖీల్లో భాగంగా మిత్రులు పోలీస్ స్టేషన్ సందర్శించారు. గ్రామీణప్రాంతాలలో శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆత్మకూర్ డిఎస్పీఆర్. రామాంజి నాయక్ హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మిడుతూరు పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలతోపాటు బైండోవర్‌కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏమైనా భూ సమస్యలు ఉన్నాయా.. కుల మతపరమైన కేసులు ఉన్నట్లయితే ఏ గ్రామాలలో ..ఏ ఏ గ్రామాలను గుర్తించారు. ఫ్యాక్షన్ గ్రామాలు ఏమైనా ఉన్నాయా అంటూ వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ నిర్మూలనకు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమావళి ప్రకారం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని లైసెన్ కలిగి ఉన్నవారు వాహనాలను డ్రైవ్ చేయాలని మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అలాంటి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్న స్టేషన్ ఎస్ఐ తో పాటు సిబ్బంది ఆయన అభినందించారు . స్టేషన్ పరిసర ప్రాంతాలలోపరిశుభ్రంగా ఉండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని గొడవలకు దిగరాదని డిఎస్పి సూచించారు.ఆయనతోపాటు నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం , మిడుతూరు ఎస్సై ఓబులేసు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాలభైరవాష్టమి వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో ఉన్న కాలభైరవ స్వామి,కాళికామాత అమ్మవారికి బహుళ అష్టమి సందర్భంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిగాయి. సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు తరలివచ్చి కాలభైరవ స్వామిని, కాళికా మాత అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ గావించారు. ఆళ్లగడ్డ రామదండు(పుల్లయ్య)భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.

# టపాకాయల విక్రయదారులు జాగ్రత్తలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 31న దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల విక్రయదారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. ఆళ్ళగడ్డ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ క్రాకర్స్ విక్రయదారులతో సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా టపాకాయల విక్రయిదారులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సమావేశం లో డిప్యూటీ తహసిల్దార్, సర్వేయర్, ఆఫీస్ సిబ్బంది,పోలీసు,ఫైర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం



**గడివేముల మేజర్ న్యూస్:** 25వతేదీ నుండి 28వ తేదీ వరకు జరగనున్న 21వ అఖిలభారత పశువులను కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఎంపిడిఓ కార్యలయం వద్ద ఎంపీడీవో వాసు దేవగుప్త ఆవిష్కరించారు. ప్రజలు అందరు పశు గణన సేకరణకు వచ్చిన వారికి వివరాలు అంధించి సహకరించగలరని పశువైద్యాదికారిని సాయిహరిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, హౌసింగ్ఏ.ఈమూర్తి, ఏపీవో వెంకటరమణ,మండల పశువైద్యాధికారి డా.కె. సాయి హరిణి, వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పశుగణన ప్రారంభం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిసి ఇందిరమ్మ, డాక్టర్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో శుక్రవారం 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పశుగణన కార్యక్రమం నాలుగు నెలల పాటు నిర్వహించడం జరుగుతుందని పశువైద్యాధికారి డా. కృష్ణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్‌లో పశుగణ రంగ పథకాల రూపకల్పన మందుల లభ్యత, టీకాల లభ్యత, నట్టల నివారణ మందుల లభ్యత ఈ గణన వల్ల అందుబాటులో ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. పశు గణనకు కోవెలకుంట్ల పరిధిలోని 128 గృహాలను సందర్శించి పశువులకు సంబందించిన లెక్కలను ఆయా యజమానుల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి పశు సంపదను ఆన్‌లైన్, నెట్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క పశు యజమానులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పశు వైద్యాధికారి కోరారు.

# అందరి దృష్టి పాలకొమ్మ

(మొదటిపేజి తరువాయి..)

అధికార ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటేగా కనిపిస్తుంది. ఆ స్థలాన్ని రూ. లక్షలు పోసి కొనుగోలు చేసిన వ్యక్తి అధికార పార్టీ వర్గానికి చెందిన కుటుంబం కావడంతో ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది. అధికార పార్టీలోని ఒక వర్గం ఆ కుటుంబం నుంచి రాజకీయ నేతగా ఉన్న శివశంకర్‌ను టార్గెట్ చేస్తూ చురుగ్గా పావులు కదుపుతున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా శివశంకర్‌కు వేధింపులు షరామాములుగా మారిపోయాయి. రికార్డులన్నీ ప్రైవేట్ స్థలంగా చూపిస్తున్నా అధికార ప్రతిపక్షాలు ప్రభుత్వ స్థలమంటూ గగ్గోలు పెడుతున్నాయి. రూ. లక్షలు పెట్టి కొన్న స్థలంలో నిర్మాణం చేపట్టిన ప్రతిసారి అడ్డంకులు సృష్టించి నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలు సాగుతున్న నేపథ్యంలో పాల కొమ్మ స్థలంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. 80వ దశకంలో చిత్తలూరు సుబ్బరాయుడు కుమారుడు చిత్తలూరు నారాయణశెట్టికి పూర్వికుల నుంచి సంక్రమించింది. చిత్తలూరు మల్లమ్మకు రూ. 6 వేలు జీవమునకు ఇచ్చి మిత హక్కులతో అనుభవించుకొని ఆమె తదనంతరం చిత్తలూరు పద్మావతమ్మకు దాన సెటిల్‌మెంట్ ద్వారా హక్కు కలిగింది. పద్మావతమ్మ భర్త చిత్తలూరు నారాయణ శెట్టి బ్రతికి ఉన్న సమయం నుంచి వివిధ రూపాల్లో కోర్టులో కేసులు నడిచాయి. నంద్యాల, హైకోర్టుల కేసులలో చిత్తలూరు కుటుంబం ప్రతివాదులపై గెలుపొందుతూ వస్తుంది. నాగులకుంట రోడ్డు విస్తరణ తర్వాత మిగిలిన స్థలాన్ని వాకా శివమ్మ, చిత్తలూరు పద్మావతమ్మ నుంచి ఇంటి నెంబర్ 2/430ని కొనుగోలు చేశారు.



వాకా శివశంకర్

రోడ్డు విస్తరణలో కోల్పోయిన స్థలానికి నష్టపరిహారాన్ని రూ. 14,54,500 చిత్తలూరు పద్మావతమ్మకు ప్రభుత్వం చెల్లించింది. 1986లో నంద్యాల మున్సిపాలిటి పాలకొమ్మ చెట్టు స్థలంపై కోర్టులో కేసు వేశారు. ఆ కేసులో పద్మావత మ్మ కుటుంబ సభ్యులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. నంద్యాల మున్సిపాలిటి 1993లో హైకోర్టును ఆశ్రయించా రు. కేసును హైకోర్టు కొట్టి వేసింది. రోడ్డు విస్తరణలో 32.32 స్కోయర్ యాడ్స్‌కు నష్టపరిహారం క్రింద ఇంటి నెంబర్ 2 /430కి చెల్లించారు. 2019లో ఇద్దరు వ్యక్తుల పై వాకా శివమ్మ నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసి వారిద్దరిపై పర్మినెంట్ ఇంజక్షన్‌ను పొందారు. ఆ కేసులో 2020లో మరోసారి విజయం సాధించారు. 2018న పట్టణ సర్వేయర్ కొలతలు వేసి సర్వే నెంబర్ 841 పార్టు విస్తీర్ణం 1.130 సెంట్లకు హద్దులు వేసి నంద్యాల మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించారు. 2019న వాకా శివమ్మకు నంద్యాల మున్సిపాలిటి ఎండార్స్‌మెంట్స్ ద్వారా హద్దులు ఏర్పాటు చేసి అందివ్వడం జరిగింది. నంద్యాల మున్సిపల్ అధికారులు స్ట్రీట్ సర్వే నెంబర్ 323 నందు 841 సర్వే నెంబర్‌గా తేలింది. 1908 ఆర్ఎస్ఆర్‌లో 841 కుంట పోరంబోకుగా ఉంది. నంద్యాల అర్బన్ ప్రాంతంగా మారడంతో 1944లో స్ట్రీట్ సర్వేలో 323గా నిర్ణయించారు. స్ట్రీట్ సర్వేలో ఇళ్ళకు సర్వే నెంబర్ల స్థానంలో ఇంటి నెంబర్లను ప్రామాణికంగా తీసుకున్నారు. అప్పట్లో ఇంటి నెంబర్ 2/430గా నిర్ణయిస్తూ అందులో చిత్తలూరు సుబ్బరాయుడు పేరును పొందుపరచారు. వాకా శివమ్మ మరణానంత రం ఆమె వారసులుగా వాకా పద్మావతమ్మ, వాకా వర ప్రసాద్, వాకా శివశంకర్‌లు హక్కును పొందారు. 2022లో భవన నిర్మాణం అనుమతి కొరకు మున్సిపాలిటిలో ధరఖాస్తు చేసుకున్నారు. నంద్యాల మున్సిపాలిటికి సమర్పించిన పత్రాల్లో సర్వే నెంబర్ 888/0, ఇంటి నెంబర్ 2/430 నాగులకుంట రోడ్డును పొందు పరచారు. ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు 888గా స్టాప్ రైటర్లు పొందు పరచడం ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతుంది. ఆ క్రమంలోనే చిత్తలూరు పద్మావతమ్మ నుంచి శివమ్మ కొనుగోలు చేసిన సమయంలో సర్వే నెంబర్ 888/0గా వేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పాల కొమ్మ చెట్టు సర్వే నెంబర్ 841 కుంట పోరంబోకు కావడంతో వివాదానికి ఆజ్యం పడింది. తాజాగా మున్సిపాలిటి నోటిసును జారీ చేసి నిర్మాణంపై 24 గంటల్లో సమాదానం ఇవ్వాలని పొందు పరచడంతో వాకా కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించడంతో నోటిసును సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హాయాంలో ఒకసారి నిర్మాణాన్ని తలపెట్టిన సమయంలో నిర్మాణ సామాగ్రిని నంద్యాల మున్సిపల్ అధికారులు అపహరించారని అప్పట్లో వాకా కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం వాకా కుటుంబ సభ్యులు అధికార పార్టీలో కొనసాగుతున్నారు. ప్రతిపక్ష వైసీపీ వాకా శివశంకర్‌ను లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికార పార్టీలోని కొందరు పరోక్షంగా శివశంకర్‌ను టార్గెట్ చేస్తుండటం ఆ పార్టీలో దుమారాన్ని రేపుతుంది.

# కోళ్ల ఫారాలతో.. కొత్త కష్టాలు..!!


గుడికల్లు రోడ్డులో ఉన్న కోళ్ల ఫారం దృశ్యం

- ఆవాసాల మధ్యలో .. ఫౌల్ట్రీ ఫాంలు
- పెరిగిపోతున్న కాలుష్యం .. దోమల బెడద
- మంచినీటి వనరుల మధ్య అశుద్ధం
- చేతులు తడుపుకునే పనిలో యంత్రాంగం
- కుక్కలతో మరింత ఆందోళన .. విష పురుగులతో భయం
- వేల కొద్ది కోళ్లు బలి.. రక్తంతో జనాలకు రోగాలు..?

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ఫౌల్ట్రీ ఫాం అంటేనే దుర్వాసనకు పుట్టినిల్లు.. అలాంటి కోళ్ల ఫాంలు జనవాసాల మధ్య ఉంటే ఎలా భరించాలి.. రోగాల బారిన పడటం కంటే మరో మార్గం లేదు.. ఫారంలో కోళ్ల శుభ్రత కారణంగా అక్కడ కుక్కల బె దద అధికంగా ఉందనే చెప్పాలి.. అంతేకాక కోళ్ల పెంట దుర్వాసనతో విషపురుగుల సంచారం అధికంగానే ఉంటుంది. ఫౌల్ట్రీ ఫాంలు ఉన్న చోట ప్రజలు ఆందోళన ఓ పక్క ఉంటే.. భయం మరో పక్కన వేదిస్తుంది.. ఎమ్మిగనూరు పట్టణానికి తాగునీరు అందించే ఏకైక వనరు ఫిల్టర్ ట్యాంకు సమీపంలో కోళ్ల పాం ఉంటే కోడి వ్యర్థాలు, వాటి ఈకలు ట్యాంకులో కలుషితం అయి పట్టణ ప్రజలకు అనారోగ్యాలు వస్తే ఎవరు బాధితులు.. వారు అందించే చేతిలో ముడుపులకు అధికారులు అలువాటు పడి ఎక్కడ పడితే అక్కడ కోళ్ల ఫాం ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తారని పట్టణ ప్రజలు వాపోతున్నారు.. కోళ్ల రక్తంతో ఆయా ప్రాంతాల్లో దోమలు పెరిగి అంటురోగాలు ప్రబలుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో కోళ్ల ఫారాలతో ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు కొత్త కష్టాలు మొదలైయ్యాయి. ఎమ్మిగనూరు పట్టణ ప్రాంతం చుట్టూ కమ్మేసిన కోళ్ల ఫారంలతో జనం చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో సున్నంబట్టి ప్రాంతంలో ఓ ఫాం యజమాని వ్యాపారాలు ప్రధాన రాదారిపైన నెలకొల్పడంతో అక్కడ వ్యర్థాల కోసం కాచుకున్న కుక్కలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గూడూరు ప్రధాన దారిలో పట్టణ


సున్నంబట్టి వద్ద వున్న కోళ్ల ఫారం దృశ్యం

ప్రజలు నివాసం ఉండే మహ బూబ్‌నగర్ వాసులు అక్కడ దుర్వాసనతో సతమతం అవుతున్నామని ఎన్ని సార్లుఅధికారులకు పిర్యాదు చేసినా పెడచెవిన పెడుతున్నారని కాలనీ వాసులు మండి పడుతున్నారు. ఇళ్లకు చేరుకోవాలంటే అక్కడ కాచుకున్న కుక్కలతో


గూడురు రోడ్డులో ఉన్న కోళ్ల ఫారం దృశ్యం

పాటు విషపురుగుల సంచారంతో ఆందోళన, భయంతో ఇళ్లకు చేరుకుంటున్నాం అంటున్నారు. ఇదిలా ఉండగా గుడికల్లు రోడ్డులోని ఫిల్టర్‌బెడ్ ఆనుకొని వున్న ఓ కోళ్లఫారం నుండి కోడి ఈకలు వెళ్లి ఫిల్టర్ బెడ్‌లో పడుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న అక్కడ రక్షితనీరు అందించే అధికారులు ఆ కోళ్ల ఫారంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. అలాగే మైనార్టీ కాలనీకు వెళ్లే ప్రధాన రహదారిలో కూడా వాహనదారులను ఇబ్బంది పెట్టే పరిస్థితి వుంది. ఇక్కడ కోళ్ల ఫారాలే ఇబ్బంది పెడుతాయి అనుకుంటే ఇక చికెన్ కొట్లు కూడా ఇంతకు రెండింతలు వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నాలుగులైన్ల రోడ్డు ఉన్నప్పటికీ శివ సర్కిల్‌లో వున్న చికెన్ ఫ్రై దుకాలుతో కారం కంట్లోపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నిటిని అధికారులు అరికట్టి ప్రజల ఇబ్బందులను తీర్చాల్సివుంది.

## చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం

**- ఉచిత ఇసుక విధానం అమలుపై మంత్రి టి.జి భరత్**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మేలు చేశారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయం వద్ద ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యావాదాలు తెలుపుతూ చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి మంత్రి టి.జి భరత్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఇసుక ఉచితంగా అందరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాంతాల నుండి ఇసుకను ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లొచ్చన్నారు. గ్రూపులుగా ఏర్పడి ఇసుకతో వ్యాపారం చేయాలని చూస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక విధానాల వల్ల ఇసుక రేట్లు భారీగా తగ్గిపోతాయన్నారు. దీనివల్ల భవన నిర్మాణ రంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. నిర్మాణాలు పెరిగి కార్మికులకు పని దొరుకుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకునే విధానాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని మంత్రి టి.జి భరత్ అన్నారు.

## అక్రమంగా టపాసులు నిల్వ ఉంచితే చర్యలు

**- కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్**



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా మందుగుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారు చేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయించినా 100, 112కు గాని సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలి

**- ఆర్టీసీ అధికారులతో సమీక్షలో మంత్రి టి.జి భరత్**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఆర్టీసీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై క్రమపద్ధతిలో ముందుకు వెళుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులుతో పాటు ఇతర అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లాలో ఆర్టీసీ బస్టాండుల పరిస్థితి గురించి ఆరా తీశారు. ఆర్టీసీకి ఉన్న స్థలాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా నివేదిక తయారు చేయాలని చెప్పారు. ఇదే సమయంలో ప్రయాణీకుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు బస్టాండు, ఆదోని, ఆలూరు, మంత్రాలయంలలో గల ఖాళీ స్థలాలను OS-15 ప్రకారం టెండర్లు పిలిచి అభివృద్ధి చేయడంతో పాటు ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రయాణీకుల సౌకర్యం కోసం బస్టాండులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ అధికారులకు చెప్పారు. తక్కువ దూరం ప్రయాణాలు సాగే రూట్లలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కర్నూలు డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు శ్రీ హరినాథ్ బాబు గారు, కర్నూలు-1 మరియు కర్నూలు-2 డిపో మేనేజర్లు మరియు అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

## నేడు మౌర్య ఆసుపత్రి ప్రారంభం



ప్రారంభానికి సిద్ధమైన ఆసుపత్రి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని దేవనగర్ ప్రాంతంలో నేడు మౌర్య ఆసుపత్రి ప్రారంభిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల హరిప్రసాద్ శుక్రవారం తెలిపారు. మౌర్య ఆసుపత్రి ఆధునాత వసతులతో ప్రతి ఒక్కరికి వైద్యం అందించడానికి ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నిరాధరణకు గురైన పురాతన విగ్రహం


పురాతన విగ్రహం

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంతకందాల గ్రామంలో నిప్పులవాగు వద్ద రావి చెట్టు తోపులో కాటమరాజు విగ్రహం కలదు. ఈ విగ్రహం చాలా పురాతనమైనది. ఈ విగ్రహం ప్రజ ల నిరాధరణకు గురైందని విగ్రహం శిలా ఫలకం పునఃప్రతిష్టకు యాదవ సంఘం నాయకుల సహాయంతో ఏర్పాటు చేస్తామని అఖిలభారత యాదవ సంఘం మహాసభ నాయకులు రఘురాముడు యాదవ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజుల కాలంలో ఏర్పాటు అయిన ఈ విగ్రహం శిలా ఫలకంపై అప్పటి లిపి కూడా లిఖించినట్లు తెలిపారు. ఈయన వెంట గురుస్వామి యాదవ్, రాజేష్ యాదవ్ ఉన్నారు.



## నూతన డీఈవోగా శ్యామ్యూల్‌పాల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్‌పాల్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న శ్యామ్యూల్ రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో శ్యామ్యూల్‌పాల్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఈవో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

## మీరు లాక్ చేసింది... నన్నుకాదు ప్రజలను...

- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- మార్నింగ్ వాక్‌లో బుగ్గనకు చేదు అనుభవం
- మున్సిపల్ ఆఫీస్‌కు లాక్....
- రోడ్డుపైనే నడుస్తూ ప్రజలతో మాటమంతి
- పద్ధతి మార్చుకోండి... టిడిపి నాయకులకు బుగ్గన సూచన


గేట్‌కు వేసిన తాళాలను చూపుతున్న మాజీ మంత్రి బుగ్గన

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** తనను అవమానపరచాలని ప్రయత్నిస్తున్న టిడిపి నాయకులు లాక్ చేసింది నన్ను కాదని...ప్రజలను అని మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మార్నింగ్ వాక్ కోసం మున్సిపల్ కార్యాలయ ఆవరణానికి వెళ్ళిన మాజీ మంత్రి బుగ్గనకు చేదు అనుభవం ఎదురైంది. కార్యాలయం గేట్ తాళం వేసి ఉండటంతో కమీషనర్‌తో పాటు సిబ్బందికి ఫోన్ చేయగా ఎవ్వరు స్పందించలేదు. దీంతో రైల్వేస్టేషన్ రోడ్డులోనే మార్నింగ్ కొనసాగించారు మాజీ మంత్రి బుగ్గన. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మిమ్మల్ని గెలిపించింది మంచి చేయటానికే అని, ఇలా ప్రజలను ఇబ్బందులకు గురిచేసేందుకు కాదన్నారు. నేను ఎక్కడికి వెళితే అక్కడ లాక్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,


కార్యాలయం ఎదురుగా టీ తాగుతున్న మాజీ మంత్రి బుగ్గన

ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, వైకాపా నాయకులు పోస్టు ప్రసాద్, మల్యాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ కుమ్మరి రాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.